క్లుప్తంగా

రామాలయంలో లలిత సహస్రనామ పారాయణం


పాల్గొన్న శ్రీమణిదీప వాసిని భజన బృందం

అనంతగిరి : మండలంలోని అమీనాబాద్‌లో గల శ్రీసీతారామచంద్ర ఆలయంలో శ్రీ మణి దీప వాసిని భజన బృందం ఆధ్వర్యంలో శుక్ర వారం లలితా సహస్రనామ పారాయణం, మణిదీప వర్ణణ పారాయణం, లింగాష్టకం నిర్వహించారు. భజనబృందం అధ్యక్షురాలు చిత్తలూరి విజయలక్ష్మి, సుజాత, రమాదేవి, పద్మ, సులోచన, లక్ష్మి, విజయ, రత్తమ్మ, విజ యలక్ష్మి, మంగమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక


ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామం లో గల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నూతన కమిటీని ఆలయ ప్రాంగణంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా పెం డ్యాల వీరస్వామి, కమిటీ సభ్యులుగా కప్పల లక్ష్మి, ఓరుగంటి వెంకటలక్ష్మి నరసింహారావు, బోళ్ల బ్రహ్మారెడ్డి, అనబత్తుల వేణు, వంగూరి నాగేశ్వరరావు, ములకలపల్లి రాంబాబులను ఎన్నుకున్నారు. అనంతరం వారిచే ఆలయ ఈఓ మృత్యుంజయ శాస్త్రి ప్రమాణస్వీకారం చేయిం చారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి తుమ్మల వెంకట చలపతి, జూనియర్ అసిస్టెం ట్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వట్టికూటి నాగయ్య, గ్రామపెద్దలు చందా శ్రీను, వట్టి కూటి ధనమూర్తి, ముస్కుల వీరారెడ్డి, రెమిడాల భిక్షం, ఉపేందర్, మల్లయ్య, నవీన్, వెంకన్న, శ్రీనివాస్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో తేజ పాఠశాల విద్యార్థులు


కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న విద్యార్థులు

కోదాడరూరల్ : సెప్టెంబర్– 17 ప్రపంచ పర్యా టక దినోత్సవం సందర్భంగా శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో పర్యాటక ప్రదేశాలను సందర్శించడం ద్వారా మానసిక ప్రశాంతత, శాంతి పొందవచ్చనే అంశంపై పాఠశాల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయం విద్యార్థులు హరికుమార్‌రెడ్డి, సృజన్‌గుప్తా, నితీష్‌రాజ్‌లు ఉత్తమ ప్రతిభ కన బరిచి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

తహసీల్దార్ కార్యాలయ స్థలం విక్రయానికి పరిశీలన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్ర వారం స్థానిక న్యాయస్థానం ఫీల్డ్ అసిస్టెంట్ బా నోతు అచ్చాలు హుజూర్‌నగర్ తహసీల్దార్ కా ర్యాలయానికి సంబంధించిన స్థలం 100 గజా లను కొలిచి హద్దులు నిర్ణయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ సివిల్ కేసు లో బాధితుడికి పరిహారం చెల్లించేందుకు గాను పైకం నిమిత్తం పట్టణంలోని తహసీల్దార్ కార్యా లయ ఆవరణలోని 100 గజాల ఖాళీ స్థలాన్ని బహిరంగ వేలంలో కోర్టు ద్వారా విక్రయించేం దుకు న్యాయస్థానం ఆదేశించినట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ


చెక్కు అందజేస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి

గరిడేపల్లి : మండలంలోని మంగాపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పేరబోయిన నాగరాజు బీఆర్‌ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ. 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియో జకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మృతుని కుటుంబానికి శుక్రవారం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అం డగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కేఎల్ఎన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్, శంబిరెడ్డి, జ్యోతిరామారావు, శోభన్‌బాబు, ఇస్సాక్, శ్రీహరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి


కోదాడ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, బీసీ నాయకులు


హుజూర్‌నగర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

కోదాడ : ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు బీసీ వర్గాల అభివృద్ధి కోసం తుది శ్వాస వరకు పోరాడిన నిఖార్సయిన తెలంగాణవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర బీసీ నాయకుడు ఈదుల కృ ష్ణయ్యయాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలోని స్వాతి థియేటర్ సమీపంలో పద్మశాలి సేవా సం ఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేస్తున్న ఆయన విగ్రహానికి శంకుస్థాపన చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, బొలిశెట్టి కృష్ణయ్య, పద్మశాలి సేవా సంఘం నాయకులు గోలి నాగరాజు, కొంగర నరసింహారావు, సంగిశెట్టి గోపాల్, నక్క చంద్రం, పొడుగు హుస్సేన్, పిండిప్రోలు శ్రీనివాస్, గిరిప్ర సాద్, శ్రీను, సైదులు, రాజేష్, దేవరశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

హుజూర్‌నగర్ : తెలంగాణ సాధనం కోసం తన పద వులను, ప్రాణాలు అర్పించిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యా లయంలో కొండా లక్ష్మణ్ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ యాకుబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సిబ్బంది ఉన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి ఎంపీడీఓ రాంచందర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న, సిబ్బంది ఉన్నారు.


నేరేడుచర్ల : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, తదితరులు

నేరేడుచర్ల : స్వాతంత్య్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రప టానికి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరితలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, సిబ్బంది, వార్డు అధికారులు ఉన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

నేరేడుచర్లలోని ప్రధాన కూడలిలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి శుక్రవారం నేరేడుచర్ల పద్మ శాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సం ఘం నియోజకవర్గ అధ్యక్షుడు మార్కండేయ, నాయకులు నర్సింహా, శ్రీనివాస్, జగన్నాథం, సోమ శేఖర్, చంద్రయ్య, కృష్ణ, రమేష్, రాంబాబు, శివ, మధు, శేఖర్ తదితరులు ఉన్నారు.

చిలుకూరు : చిలుకూరు మండల పరిషత్, తహ సీల్దార్ కార్యాలయాల్లో, మండలంలోని గ్రామ పం చాయతీ కార్యాలయాల్లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


చిలుకూరు : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

మునగాల : ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని తహ సీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ వి. ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, సీనియర్ అసి స్టెంట్ స్వప్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి వేడుకలను శుక్రవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆ సంఘం నాయ కులు ఎం.సాయికుమార్, రాజు, రంగారావు, గణే ష్, శివ, మధు, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారు లు డాక్టర్.జాన్‌పాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకు లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు


కోదాడరూరల్ : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రాంచందర్‌రావు, తదితరులు


మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

న్యాయం చేయాలని వరద బాధితుల ధర్నా


ఇన్‌చార్జ్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న కూచిపూడి గ్రామ వరద బాధితులు

కోదాడరూరల్ : వరద ముంపుకు గురైన వారందరికీ న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని కూచిపూడి గ్రామస్తులు శుక్రవారం కోదాడ పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వరద బాధితులకు సహాయం చేయడంలో అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులు నిజమైన లబ్ధిదారులకు కాకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా చేస్తూ బాధితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపిం చారు. అధికారులు మరోసారి గ్రామంలో సర్వే చేపట్టి నష్టపరిహారం అందని వారికి న్యాయం జరిగే లా చూడాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఇన్‌చార్జ్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్ట ఈమండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్, శెట్టి చంద్రయ్య, రమేష్, వెంకటనారాయణ, ఖరీం, కోటయ్య, సాయయ్య, వెంకట్, గోపి తదిత రులు ఉన్నారు.

పనుల గుర్తింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష


ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి వివరణ తీసుకుంటున్న అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష

అనంతగిరి : వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను ఉపా ధి హామీ పనుల గుర్తింపు కోసం ప్రణాళిక సిద్ధం చేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ, అడిషనల్ డీఆర్ డీఓ శిరీష అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ సుష్మా అధ్యక్షతన నిర్వహించిన ఎంజీఎన్‌ఆర్‌ఈ జీఎస్ మూడవ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఉపాధి పనుల గుర్తింపునకు అక్టోబర్ 2వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. గత మూడు సంవత్స రాల పనిదినాల ఆధారంగా సగటున లేబర్ బడ్జెట్ రూపొందించుకోవాలని సూచించారు. ఎన్‌ఆర్‌ఎం పనులు, వ్యక్తిగత పనులైన ఇంకుడు గుంతలు, పశు వులు, గొర్రెల పాకల పనులను గుర్తించాలని తెలిపారు. కాగా, 19 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనుల్లో పొరపాట్లు, దుర్వినియోగానికి గాను ఏపీఓతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు, కంప్యూ టర్ ఆపరేటర్‌కు అపరాధ రుసుము, రికవరీల నిమిత్తం రూ.అరవై రెండు వేల నాలుగు వందల యాభై ఎనిమిది వేలను అడిషనల్ డీఆర్‌డీఓ విధిం చారు. అనంతరం ఉపాధి హామీ పనులపై నివేదిక లను డీఆర్‌పీలు చదివి వినిపించారు. ఇదిలా ఉండ గా ఖానాపురంలో జరిగిన సామాజిక తనిఖీలో ఎలాంటి తప్పిదం జరగలేదంటూ సిబ్బంది ఇచ్చిన నివేదికపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, జిల్లా విజిలెన్స్ అధికారి లింగారెడ్డి, అద నపు విజిలెన్స్ అధికారి ఆశా, ఎస్సార్పీ రాఘవులు ఏపీఓ శ్రీనివాసరావు, టీఏలు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరే టర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో వయోవృద్ధులకు క్రీడా పోటీలు


క్రీడా పోటీల్లో పాల్గొన్న వయోవృద్ధులు

కోదాడరూరల్ : వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను పుర స్కరించుకొని కోదాడ పట్టణం లోని పెన్షనర్స్ భవన్‌లో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను శుక్రవారం అఖిల భారత వయోవృద్ధుల సమైక్య కార్యవర్గ సభ్యుడు రావెళ్ల సీతారామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభాలో 11 శాతం ఉన్న వయోవృద్ధుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, ఉపాధ్యక్షుడు విద్యాసా గర్, ప్రధాన కార్యదర్శి హమీద్‌ఖాన్, గడ్డం నర సయ్య, వెంకటేశ్వర్లు, జగన్‌మోహన్‌రావు, హనుమా రెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : సహకారం సంఘం అందజేసే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్ర వారం మండలంలోని కీతవారిగూడెంలో గల రాయి నిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడారు. ఎకరంన్నరకు పైగా వ్యవ సాయ భూమి ఉన్న రైతులకు రూ.6 లక్షల వరకు ట్రాక్టర్లు, జీవాలు, కోళ్ల ఫారాలు, గేదెలకు దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరె క్టర్లు చనగాని సాంబయ్య, కడప రజిత, పాటు నాగే శ్వరరావు, కృష్ణ, రామనాథం, మాజీ ఎంపీటీసీ మున్నీసాచాంద్‌మియా, రైతులు అంజయ్య, సురేష్, సోమయ్య, సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషిచేస్తా

చిలుకూరు : బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగా, సహకార సంఘంలో సిబ్బంది పని తీరు సక్ర మంగా లేదని, అవినీతి జరుగుతోందని పలువురు రైతులు సమావేశంలో ఆరోపించారు. కార్యక్రమం లో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని రైతుల ఆందోళన

నడిగూడెం : మండలంలోని తెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ శుక్ర వారం ఆ సంఘం చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ ప్రభాకర్ రావు సంఘం ప్రగతి నివేదిక చదివి వినిపించారు. కాగా, రుణమాఫీ కాలేదని పలువురు రైతులు సభ లో ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక లోపంతో రుణమాఫీ కాలేదని సీఈఓ వారికి వివరించారు. సంఘం పరిధిలోని 507 మంది రైతులకు రుణమా ఫీ అయిందని, 433 రైతులకు కాలేదని, ఈ విషయా న్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

చిలుకూరు : చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో సాంకేతిక సమస్యతో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు కాక రుణమాఫీ కాని 41 మంది రైతుల వివరాలను నల్గొండ సహకార బ్యాంక్‌లో ఆన్‌లైన్ చేసినట్లు పీఏసీఎస్ సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు.

నడిగూడెం ఎంఈఓగా ఉపేందర్‌రావు


బాధ్యతలు స్వీకరిస్తున్న ఉపేందర్‌రావు

నడిగూడెం : నడిగూడెం మండల విద్యాధికారిగా బి.ఉపేందర్‌రావు శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయనను కార్యాలయం సిబ్బంది సన్మానిం చారు. కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, రాజశేఖ ర్‌రెడ్డి, సీఆర్‌పీలు నందిగామ రామారావు, గురు స్వామి, అంజన్‌గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు శాఖమూడి అప్పారావు, ఖలీల్ అహ్మద్, తదితరు లు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

మేళ్లచెరువు : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని మండల ప్రత్యేక అధికారి పద్మ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, విద్యుత్, తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల న్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అస్గర్ అలీ, ఎం ఈఓ వెంకటరెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్, ఏపీఓ శైలజ, ఏపీఎం శ్రీనివాస్, పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఈఓకు వినతి

అనంతగిరి : గ్రామ పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణ కష్టంగా మారిందని, ప్రత్యేక గ్రాంట్స్ విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు డిప్యూటీ సీఈఓ శిరీషకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. 2023– 24 ఆర్థిక సంవత్సరంలో ప్రభు త్వం ఎస్‌ఎఫ్‌సీ నిధులు విడుదల చేయకపోవడం తో పంచాయతీల నిర్వహణకు అప్పులు చేస్తున్నా మని తెలిపారు. ట్రాక్టర్ ఈఎంఐ, సిబ్బంది వేత నాలు, విద్యుత్ చార్జీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వీఓఏలు గ్రామాల్లో సర్వేలకు సహక రించడం లేదని వివరించారు.

యువతకు భగత్‌సింగ్ ఆదర్శప్రాయుడు


భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థులు

మునగాల : దేశంలో విద్యార్థి, ప్రజా పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత షాహిద్ భగత్‌సింగ్ అని, యువ తకు భగత్‌సింగ్ ఆదర్శప్రాయుడని ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సీహెచ్.సీతారామ్ తెలిపారు. శుక్ర వారం మండల కేంద్రంలోని తెలం గాణ ఆదర్శ పాఠశాలలో ఏఐఎస్‌ఎఫ్ మండల కమిటీ ఆధ్వ ర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుక లు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లా డారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శివనాయక్, నాయకులు చందు, అక్కిన పల్లి సాయిరామ్, సీహెచ్.ప్రదీప్, వికాస్, విద్యార్థు లు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ


గరిడేపల్లిలో విరాళాలు సేకరిస్తున్న కళాకారులు

గరిడేపల్లి : ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం గరిడేపల్లిలో శుక్రవారం జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు విరాళాలు సేకరిం చారు. కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి, సీనియర్ కళాకారులు కోట వీరస్వామి, పాముల కృష్ణయ్య, వినయ్, పాముల వెంకటేష్, శ్రీను, దయానందం, నాగలక్ష్మి, వెంకటమ్మ, సువర్ణ, రవణమ్మ, సరిత పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం శుక్రవారం నేరేడుచర్లలో తెలంగాణ ఉద్యమ నిరు ద్యోగుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. కళాకారులు ఆటాపా టలతో విరాళాలు సేకరించడం పలువురిని ఆకట్టు కుంది. సంఘం జిల్లా అధ్యక్షుడు పేరాల యాదగిరి, కళా బృందం నాయకులు కోట వీరస్వామి, ఉపేం దర్, వెంకటేష్, కృష్ణ, శ్రీను, ములకలపల్లి సం తోషమ్మ, నాగలక్ష్మి, వెంకటమ్మ, సువర్ణ, క్రాంతి, సరిత, దయానంద్ ఉన్నారు.

సాయిబాబా మందిరానికి పంచహారతి బహూకరణ


పంచహారతి అందజేస్తున్న చక్రధరాచార్యులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరానికి శుక్రవారం సిరిపురం శ్రీకోదం డరామస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా పని చేస్తున్న వేదాంతం చక్రధరాచార్యులు దంపతు లు పంచహారతి బహూకరించారు. కార్యక్రమంలో సాయి సేవ సమితి అధ్యక్షుడు ఎం.వి.రమణ, కార్య దర్శి రేపాల పురుషోత్తం, అర్చకులు రాజశేఖర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో సిబ్బంది పిచ్చి మొక్కలను తొలిగించారు. కౌన్సిలర్ తేజావత్ రాజా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు అధికారు లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని రామాపురం అంగన్ వాడీ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ డి.వెంకటేశ్వర్లు శుక్రవారం మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, సునిత, వార్డు అధికారి గోపినాథ్, అం గన్‌వాడీ టీచర్ సరిత, ఆశా వర్కర్లు యశోద, సునిత, పద్మ ఉన్నారు.

మహా రుద్రాభిషేకం ఆహ్వాన పత్రిక అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లోక కళ్యాణార్థం అక్టోబర్ 27న నిర్వహించబోయే మహా రుద్రాభిషేకం ఆహ్వాన పత్రికలను శుక్రవారం మం డల విద్యాధికారి సైదానాయక్, ఇన్‌చార్జ్ తహ సీల్దార్ నాగేందర్‌లకు నిర్వాహణ కమిటీ సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు, యడ్ల విజయ్‌లు అందజే శారు. కిత సుధాకర్, హెచ్ఎం జయవాణి దేవి, మాతంగి ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలను వ్యతిరేకించాలి

మఠంపల్లి : దేశంలో జమిలి ఎన్నికలు తెచ్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఎం మండల కార్యద ర్శి మాళోతు బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నాయిపాలెంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సీపీఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శి గా ఎం.బాలును ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు జాల తిరుపతయ్య, స్వామినాయక్, మగ తానాయక్, యోహాన్, కార్యకర్తలు వెంకటే ష్‌నాయక్, దుర్గాప్రసాద్, సరిత పాల్గొన్నారు.

కుల గణన చేపట్టాలి

మోతె : రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను వెంటనే చేపట్టి రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మం డలంలోని తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామ శాఖ మహా సభలో ఆయన పాల్గొని మాట్లా డారు. కార్యక్రమంలో పిచ్చయ్య, వెంకటరెడ్డి, బాణాల బ్రహ్మాచారి, నవిలే వీరయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్

నేరేడుచర్ల : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహాభావం పెంపొందుతుందని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలం లోని పెంచికల్‌దిన్నె గ్రామంలో డివిజన్ స్థాయి బాల బాలికల అండర్ –14, 17 కబడ్డీ పోటీలను ఎం ఈఓలు సత్యనారాయణరెడ్డి, చత్రునాయక్, కాటయ్యలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లా డారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, వాసవీ క్లబ్ సభ్యులు రాచకొండ విజయలక్ష్మి, బట్టు మధు, వెంకటేశ్వర్‌రావు, రామచంద్రయ్య, నర్సిం హారావు, శ్రీధర్, నాగరాజు, పరశురాం ఉపాధ్యాయు లు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు అయ్యప్ప ఆలయంలో 41 రోజు పండుగ

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వా మి దేవాలయంలో శనివారం 41 రోజుల పండుగ, అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29న స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

మోతె : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మోతె మండలంలోని సిరికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మేనేజర్ సీహెచ్.వర హాలు విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులచే స్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.శ్రీను, ఉపాధ్యాయు లు కోటేశ్వరరావు, రాంబాబు, మారయ్య, సాజిద్, సతీష్, గోవర్దన్, గోవర్ధన్‌రెడ్డి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడిగా ఆంజనేయులు

మేళ్లచెరువు : టీఎస్ యూటీఎఫ్ మేళ్లచెరువు మం డల అధ్యక్షుడిగా కె.ఆంజనేయులు నియమితుల య్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గురువారం ఆ సంఘం డివిజన్ కార్యాలయంలో జరిగిన సమావే శంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొ న్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శ్రీమన్నారాయణ, రెహానాబేగం, కోశాధికారిగా వీరయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బ్యాగులు, బట్టలు పంపిణీ

చిలుకూరు : మండల కేంద్రంలోని బీసీ వసతి గృ హంలో అనాథ పిల్లలకు మాజీ ఎంపీటీసీ, శక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు తన తల్లి నారమ్మ జ్ఞాపకార్థం బ్యాగులు, బట్టలు పం పిణీ చేశారు. కార్యక్రమంలో తుమ్మల గోపయ్య, తలారి జానకిరాములు, తలారి నాగరాజు, సైదమ్మ, రాము, సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

నేరేడుచర్ల : పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల వేత నాలను చెల్లించాలని కోరుతూ శుక్రవారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయ ధరణి ఆపరేటర్లు తహసీల్దా ర్‌కు వినతిపత్రం అందజేశారు. ధరణి ఆపరేటర్ల సం ఘం నాయకుడు గణేష్ తదితరులు ఉన్నారు.

రేపు మునగాలలో వైద్య శిబిరం

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం శంకర్ కంటి ఆసుప త్రి (హైదరాబాద్), సనేలా కంటి ఆసుపత్రి (హైద రాబాద్)వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త గంధం సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సైదులు కోరారు.